

## షియోమీ బడ్జెట్ 5జీ ఫోన్
### ప్రారంభ ధర రూ.9,999

హైదరాబాద్, జనవరి 8: చైనాకు చెందిన ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ షియోమీ.. దేశీయ మార్కెట్లోకి చౌక ధరకలిగిన 5జీ స్మార్ట్‌ఫోన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. రెడ్మీ నోట్ 14 సిరీస్‌లో భాగంగా విడుదల చేసిన ఈ స్మార్ట్‌ఫోన్ రూ.9,999 ప్రారంభ ధర కాగా, గరిష్ఠంగా రూ.11,999కి లభించనున్నది. 6.88 ఇంచుల హెచ్‌డీ-డాట్ డ్రాప్ డిస్‌ప్లేతో తయారైన ఈ స్మార్ట్‌ఫోన్ స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 2 5జీ ప్రాసెసర్, 12 జీబీ ర్యామ్, 50 మెగాపిక్సెల్ ఏఐ డ్యూయల్ కెమెరా సిస్టమ్, 5160 మెగావాట్ల బ్యాటరీ, 128 జీబీ మెమొరీని 1 టీబీకి పెంచుకునే విధంగా తయారు చేసింది.

## జీఎమ్మార్ గ్రూపు ఖాతాల్లోకి 6,300 కోట్లు

న్యూఢిల్లీ, జనవరి 8: అబుధాబికి చెందిన సావరిన్ వెల్త్ ఫండ్ ఏడీఐఏ నుంచి రూ.6,300 కోట్ల నిధులు అందాయని జీఎమ్మార్ గ్రూపు ప్రకటించింది. దీంతో జీఎమ్మార్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ రుణాలు తీరనున్నాయని పేర్కొంది. గతేడాది అక్టోబర్‌లో జీఎమ్మార్ గ్రూపులో రూ.6,300 కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో ఈ పెట్టుబడులకు సమానమైన ఆప్షనలీ కన్వర్టబుల్ డిబెంచర్లను జారీ చేసింది. జీఎం రావు ఆధ్వర్యంలో నడుస్తున్న జీఈపీఎల్..జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్స్ లిమిటెడ్ ప్రమోటర్ కావడం విశేషం. ప్రస్తుతం జీఎమ్మార్ గ్రూపు..ఢిల్లీ, హైదరాబాద్, గోవా, ఫిలిప్పీన్స్, ఇండోనేషియాల్లో విమానాశ్రయాలను నిర్వహిస్తున్నది.

**జీఎమ్మార్ చేతికి బర్డ్ ఢిల్లీ జనరల్**

బర్డ్ ఢిల్లీ జనరల్ ఏవియేషన్ సర్వీసెస్‌లో మెజార్టీ వాటాను కొనుగోలు చేయబోతున్నది జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్స్. విమానాశ్రయ అనుబంధ సేవలను మరింత విస్తరించడానికి బర్డ్ ఢిల్లీలో 50 శాతం వాటాను కొనుగోలు చేయడానికి రూ.15.02 కోట్ల నిధులు వెచ్చించబోతున్నది సంస్థ. ఈ విషయాన్ని సంస్థ బీఎస్‌ఈకి సమాచారం అందించింది.

### ఇంటర్నేషనల్ టికెట్లపై విడుతలవారిగా చెల్లింపులు

# మేక్‌మైట్రిప్ ప్రత్యేక ఆఫర్

న్యూఢిల్లీ, జనవరి 8: రవాణా సదుపాయాలు సమకూరుస్తున్న మేక్‌మైట్రిప్..కస్టమర్లను ఆకట్టుకోవడానికి వినూత్న ఆఫర్‌ను తెరపైకి తీసుకొచ్చింది. అంతర్జాతీయ ప్రయాణికులను ఆకట్టుకోవడంలో భాగంగా తమ ముందస్తు విమాన టికెట్ బుకింగ్ చేసుకున్నవారు ఒకేసారి చెల్లింపులు జరుపాల్సిన అవసరం లేదని, విడతలవారీగా చెల్లిస్తే సరిపోతున్నదని వెల్లడించింది. ముందస్తు బుకింగ్ చేసుకున్న సమయంలో విమాన టికెట్ చార్జిలో 10 శాతం నుంచి 40 శాతం మధ్యలో చెల్లిస్తే సరిపోతున్నదని, మిగతాది ప్రయాణానికంటే ముందు లేదా బుకింగ్ చేసుకున్న నాటినుంచి 45 రోజులు ఏది ముందు వస్తే ఆ రోజు చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించింది. ఈ ఆఫర్‌ను ఎంచుకున్నవారు ఎలాంటి అదనపు చెల్లింపులు జరుపాల్సిన అవసరం లేదని పేర్కొంది. విమానయాన రంగంలో ఇలాంటి ఫీచర్ ప్రవేశపెట్టడం ఇదే తొలిసారని, ప్రయాణికులు తమ అంతర్జాతీయ రూట్లకోసం ఒకేసారి చెల్లింపులు జరుపాల్సి వస్తుండటంతో ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వీరికి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ స్కీంను ప్రవేశపెట్టినట్లు మేక్‌మైట్రిప్ చీఫ్ ఆపరేటింగ్ అధికారి సౌజన్య శ్రీవాత్సవ తెలిపారు. ముఖ్యంగా అతిపెద్ద కుటుంబాలు లేదా గ్రూపులు తమ అంతర్జాతీయ బుకింగ్‌లపై ఒకేసారి మొత్తం చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ కొత్త స్కీంతో వీరికి ప్రయోజనాలు కలుగనున్నాయన్నారు. ఎక్కువ మంది భారతీయులను అంతర్జాతీయ విమానాల బుకింగ్ చేసుకునేందుకు వీలుగా ఈ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ స్కీంనకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభించిందని, ఒంటరిగా, జంటలు, కుటుంబాలు అంతర్జాతీయ రూట్లలో ప్రయాణించేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నదన్నారు.






## సింగరేణికి 'స్పెషల్ క్యాంపెన్ 4.0' పురస్కారం

హైదరాబాద్, జనవరి 8 (నమస్తే తెలంగాణ) : పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తూ అత్యధికంగా పరిసరాలను శుభ్రం చేసినందుకు సింగరేణి కాలరీస్ సంస్థకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. కేంద్రప్రభుత్వం నిర్వహించిన 'స్పెషల్ క్యాంపెన్ 4.0' పురస్కారం వరించింది. ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్‌కు కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి ఈ అవార్డును అందజేశారు. 2024 అక్టోబర్ 2 నుంచి అక్టోబర్ 31 వరకు స్పెషల్ క్యాంపెన్ 4.0లో భాగంగా సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో 216 ప్రదేశాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు.

# మార్కెట్లను ముంచిన జీడీపీ

### తీవ్ర ఊగిసలాటల మధ్య నష్టపోయిన సూచీలు



ముంబై, జనవరి 8: దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీ నాలుగేండ్ల కనిష్ఠ స్థాయికి పడిపోనున్నదని కేంద్ర ప్రభుత్వం అంచనాలను విడుదల చేయడం మదుపరుల్లో ఆందోళన నెలకొన్నది. తీవ్ర ఊగిసలాటల మధ్య కొనసాగిన సూచీలు చివరకు నష్టాల్లో ముగిశాయి. కార్పొరేట్ల మూడో త్రైమాసికపు ఆర్థిక ఫలితాలు కూడా ప్రారంభంకానుండటం కూడా మదుపరుల్లో ఆందోళన నెలకొన్నది. వీటికి తోడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధుల ఉపసంహరణ కొనసాగుతుండటం, రూపాయి మరింత బలహీనపడటం సూచీలపై ప్రతికూల ప్రభావం చూపాయి. ఇంట్రాడేలో 700 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 50.62 పాయింట్లు కోల్పోయి 78,148.49 వద్ద ముగిసింది. మరోసూచీ నిఫ్టీ 18.95 పాయింట్లు కోల్పోయి 23,688.95 వద్ద నిలిచింది. దేశ ఆర్థిక వ్యవస్థ నెమ్మదించనుండటం, క్యూ3లో కార్పొరేట్లు నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించే అవకాశాలుండటం మార్కెట్లో తీవ్ర ఆటుపోటులకు లోనయ్యాయని, చివర్లో బ్లూచిప్ సంస్థల నుంచి లభించిన మద్దతుతో భారీ నష్టాల నుంచి కోలుకున్నాయని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. అమెరికా బాండ్ ఈల్డ్‌లు పెరుగుతుండటం, ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లు తగ్గించే అవకాశాలు సన్నగిల్లడం కూడా మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయి. 30 షేర్ల ఇండెక్స్‌లో అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్‌అండ్‌టీ, సన్‌ఫార్మా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్‌టీపీసీ, ఎస్బీఐ షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. కానీ, టీసీఎస్, రిలయన్స్, ఐటీసీ, హెచ్‌సీఎల్ టెక్, మారుతి లాభాల్లో ముగిశాయి. బీఎస్‌ఈ స్మాల్‌క్యాప్ 1.12 శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.08 శాతం చొప్పున నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే కన్జ్యూమర్ డ్యూరబుల్ 1.86 శాతం నష్టపోగా, క్యాపిటల్ గూడ్స్ 1.34 శాతం, సర్వీసెస్ 1.26 శాతం, పవర్ 1.17 శాతం, యుటిలిటీ రంగ షేర్లు కుదేలవగా..ఎనర్జీ, ఐటీ, ఆయిల్‌అండ్ గ్యాస్, రియల్టీ, టెక్, ఐటీ రంగ సూచీలు లాభాల్లో ముగిశాయి.

**స్టాండర్డ్ గ్లాస్ ఐపీవో 182 రెట్ల బిడ్డింగ్‌లు**

స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్ ఐపీవోకి అపూర్వ స్పందన లభించింది. సంస్థ జారీ చేసిన షేర్ల కంటే 182.57 రెట్ల అధిక బిడ్డింగ్‌లు దాఖలయ్యాయి. రూ.410 కోట్ల నిధుల సేకరణకు సంబంధించి సంస్థ జారీ చేసిన 2,08,29,567 షేర్లకుగాను 3,80,27,59,991 షేర్ల బిడ్డింగ్‌లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ విభాగం నుంచి అత్యధికంగా 327 రెట్ల సబ్‌స్క్రిప్షన్ కాగా, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ 275 రెట్లు, రిటైల్ విభాగం 64 రెట్లు అధికంగా బిడ్లు వచ్చాయి. సోమవారం ప్రారంభమైన ఈ వాటా విక్రయం బుధవారం ముగిసింది. ఇష్యూ సైజ్ రూ.133-140 మధ్యలో నిర్ణయించింది.

**రూపాయి కకావికలం**

రూపాయి కకావికలమైంది. వరుసగా రెండో రోజు బుధవారం ఒకేరోజు 17 పైసలు పడిపోయి చారిత్రక కనిష్ఠ స్థాయి 85.91కి పడిపోయింది. అమెరికా కరెన్సీ డాలర్ మరింత బలోపేతం కావడం, క్రూడాయిల్ ధరలు భగ్గుమండటం వల్లనే రూపాయి భారీగా పతనమైంది.

## హైదరాబాద్‌లో బ్రిగేడ్ కమర్షియల్ ప్రాజెక్టు

హైదరాబాద్, జనవరి 8:రియల్టీ సంస్థ బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ హైదరాబాద్‌లో హౌజింగ్, కమర్షియల్ ప్రాజెక్టును నిర్మించబోతున్నది. రూ.4,500 కోట్ల పెట్టుబడితో పది ఎకరాల స్థలంలో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టు వచ్చే నాలుగేండ్లలో పూర్తికానున్నట్లు కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమర్ మైసోర్ తెలిపారు. 45 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో చేపడుతున్న ఈ ప్రాజెక్టులో 25 లక్షల చదరపు అడుగుల్లో లగ్జరీ హోమ్స్‌ను, 20 లక్షల చదరపు అడుగుల్లో కమర్షియల్ టవర్, 6 లక్షల చదరపు అడుగుల్లో మాల్, 10 లక్షల చదరపు అడుగుల్లో ఆఫీస్ స్థలాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

## పసిడి దిగుమతుల్లో కోత

న్యూఢిల్లీ, జనవరి 8: పసిడి దిగుమతుల డాటాను కేంద్ర ప్రభుత్వం సవరించింది. నవంబర్ నెలలో 5 బిలియన్ డాలర్ల బంగారం మాత్రమే దిగుమతైందని వెల్లడించింది. గతంలో 9.84 బిలియన్ డాలర్లు అయినట్లు తెలిపింది. ఇన్‌బౌండ్ షిప్‌మెంట్‌లో డబుల్ అకౌంటింగ్‌ను సరిచేయడం వల్లనే దిగుమతులు తగ్గాయని కేంద్ర వాణిజ్యమంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. అలాగే ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు ఎనిమిది నెలల్లో దిగుమతులు కూడా 11.7 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్లు తెలిపింది.

## బిగ్‌'సి'లో సంక్రాంతి ఆఫర్లు





హైదరాబాద్, జనవరి 6: ప్రముఖ మొబైల్ రిటైల్ దిగ్గజం బిగ్‌'సి'.. సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకొని ఆకర్షణీయమైన ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా కంపెనీ ఫౌండర్, సీఎండీ బాలు చౌదరి మాట్లాడుతూ.. ఈ సంక్రాంతి సందర్భంగా ప్రతి మొబైల్ కొనుగోలుపై రూ.10 వేల వరకు మొబైల్ ప్రొటెక్షన్‌తోపాటు రూ.5,999 విలువైన స్మార్ట్‌వాచ్, రూ.1,799 విలువైన ఎయిర్‌బడ్స్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఇటీవల మార్కెట్లోకి వచ్చిన ఒప్పో రెనో 13 మొబైల్ కొనుగోళ్లపై రూ.7,990 విలువ కలిగిన స్విస్ మిలిటరీ స్పీకర్‌తోపాటు ఏడాదిపాటు మొబైల్ ప్రొటెక్షన్, రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్‌ను కూడా అందిస్తున్నట్లు చెప్పారు.

- స్మార్ట్‌ఫోన్ కొనుగోలుపై రూ.15 వేల వరకు తక్షణ క్యాష్ బ్యాక్
- బ్రాండెడ్ యాక్సెసరీస్‌పై 51 శాతం డిస్కౌంట్
- వడ్డీ, డౌన్‌పేమెంట్ లేకుండానే మొబైల్ కొనుగోలు అవకాశం
- ఐఫోన్ మొబైల్‌పై రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్
- వివో-ఒప్పో మొబైళ్ల కొనుగోలుపై 10 శాతం వరకు క్యాష్‌బ్యాక్
- వన్‌ప్లస్, రియల్‌మీ మొబైళ్లపై రూ.3 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్
- ఎంఐ మొబైళ్లపై రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్
- ఏటీఎం కార్డ్సుపై ఎలాంటి వడ్డీ, డౌన్ పేమెంట్ లేకుండా మొబైళ్లు, స్మార్ట్ టీవీ, ల్యాప్‌టాప్, ఏసీలను కొనుగోలు చేయవచ్చును.

## ఫుడ్‌పాయిజన్ ఘటనపై కొనసాగుతున్న వైద్యుల పర్యవేక్షణ

కలెక్టరేట్, జనవరి 8: నగరంలోని మహాత్మాజ్యోతిభాపూలే బాలికల గురుకుల పాఠశాల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ నేపథ్యంలో విద్యార్థినులపై వైద్యుల పర్యవేక్షణ కొనసాగుతున్నది. బుధవారం ప్రభుత్వ వైద్యుల బృందం ఉదయం నుంచి సాయంత్రం వరకు వసతి గృహంలోనే ఉండి, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు పరీక్షించారు. అస్వస్థతకు గురైన వారిలో అత్యధికులు తమ తల్లిదండ్రులతో ఇండ్లకు వెళ్లిపోగా, మిగతా వారిని వసతిగృహంలోనే విశ్రాంతి తీసుకునేలా ఏర్పాట్లు చేశారు. ఫుడ్ పాయిజన్ ఘటన విషయం పత్రికల్లో రావడంతో పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, వారి బంధువులు తరలివచ్చారు. తమ పిల్లలను చూసుకుని బోరుమన్నారు. విద్యార్థులకు అనారోగ్య సెలవులు తీసుకుని, తమ వెంట తీసుకెళ్లడం కనిపించింది. కాగా, జరిగిన సంఘటనపై వివరాలు తెలుసుకునేందుకు సంబంధిత అధికారులు బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గురుకుల స్కూల్‌కు తరలివచ్చారు. ఎలాంటి ఇబ్బందులున్నా తమకు చెప్పాలంటూ, విద్యార్థుల్లో ధైర్యం నింపేయత్నం చేశారు. కాగా, విద్యార్థుల క్షేమ సమాచారం తెలుసుకునేందుకు ఎంజేపీఎస్‌సీ ప్రాంతీయ సమన్వయాధికారికి పలుమార్లు ఫోన్ చేసినా, స్పందించకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా మండిపడుతుండడం పాఠశాల వసతి గృహం ఎదుట కనిపించింది.



యశోద దవాఖాన డాక్టర్ సునీల్ దాచేపల్లితో జగదీశ్ చందర్‌రావు, రాజయ్య

## మోకాళ్ల నొప్పి అంటే నిర్లక్ష్యం చేయొద్దు

విద్యానగర్, జనవరి 8: మోకాళ్ల నొప్పిని చిన్న విషయంగా తీసుకోవద్దని, తొలిదశలోనే చికిత్స చేయించుకోవాలని సోమాజిగూడ యశోద ఆసుపత్రి సీనియర్ ఆర్థోపెడిక్, రోబోటిక్ జాయింట్ రిప్లేస్‌మెంట్ నిపుణుడు డా. సునీల్ దాచేపల్లి సూచించారు. బుధవారం కరీంనగర్ యశోద దవాఖానలో విలేకరులతో ఆయన మాట్లాడారు. మోకాళ్ల నొప్పిని నిర్లక్ష్యం చేస్తే చివరకు నడవడం కూడా కష్టమవుతుందని, ఇందుకు రోబోటిక్ శస్త్రచికిత్స ఎంతో మేలైనదని, త్వరగా ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. కాగా, కరీంనగర్‌కు చెందిన అడ్వకేట్ జగదీశ్ చందర్ రావు, హెడ్ కానిస్టేబుల్ రాజయ్య మాట్లాడుతూ కొన్నేండ్లుగా తాము మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నామని, మిత్రుల సూచనల మేరకు యశోద హాస్పిటల్‌లో డాక్టర్ సునీల్ దాచేపల్లిని సంప్రదించామని, వైద్యం చేయించుకున్నామని చెప్పారు. రోబోటిక్ సర్జరీ చేయడంతో తాము ఆరోగ్యవంతంగా ఉన్నామని, మళ్లీ మునుపటిలా నడుస్తున్నామని, మెరుగైన చికిత్స అందించిన యశోద యాజమాన్యం, వైద్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# రిషితకు సాయం చేయండి

- మూగ, వినికిడి లోపంతో చిన్నారి అవస్థ
- శస్త్ర చికిత్సతో తలలో కాక్లర్ ఇంప్లాంట్ హియరింగ్ మెషిన్ అమర్చిన వైద్యులు
- ఆర్థిక ఇబ్బందితో నిలిచిపోయిన స్పీచ్ థెరపీ
- కూతురి ఆరోగ్య పరిస్థితిని చూసి తల్లడిల్లుతున్న తల్లిదండ్రులు
- ఆపన్నహస్తం అందించాలని వేడుకోలు



తండ్రి రాజశేఖర్‌తో చిన్నారి రిషిత



రిషితకు ఎడమ చెవి పై భాగంలో తలలో అమర్చిన కాక్లర్ ఇంప్లాంట్ హియరింగ్ మెషిన్

ముకరంపుర, జనవరి 8: బోసి నవ్వులతో చురుగ్గా ఉండే కూతురిని చూసి ఆ తల్లిదండ్రులు మురిసిపోయారు. కానీ ఉలుకూ పలుకూ లేకుండా కనీసం శబ్దాలకు స్పందించడం లేదని తెలిసి తల్లడిల్లారు. పాపకు 'వినికిడి లోపం'తో పాటు 'మూగ' గా వైద్యులు నిర్ధారించడంతో కన్నీటి పర్యంతమయ్యారు. లక్షలాది రూపాయలు వెచ్చించి రెండు సార్లు శస్త్రచికిత్స చేయించినా, నెలవారీగా చేసే స్పీచ్ థెరపీకి డబ్బులు లేక సమస్య మళ్లీ మొదటికి రాగా, కన్నీరుమున్నీరవుతున్నారు. ఆపన్న హస్తం అందించి ఆదుకునే చేతుల కోసం నిరీక్షిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. పోతు రాజశేఖర్-కావ్యశ్రీ సొంతూరు రామడుగు మండలం రంగసాయిపల్లె. వీరికి కూతురు రిషిత(8), మణిహార్ (4)సంతానం. గ్రామంలో ఉపాధి లేక రాజశేఖర్ తన కుటుంబంతో కరీంనగర్‌కు వలస వచ్చి, రేకుర్తిలో అద్దెకు ఉంటున్నాడు. డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే రిషితకు 11 నెలల వయసున్న సమయంలో ఇంట్లో స్టీల్ వస్తువులు కింద పడి పెద్ద శబ్దం వచ్చినా పాప స్పందించకపోవడం చూసి తల్లిదండ్రులు ఆందోళన చెందారు. 2017లో దవాఖానల్లో పరీక్షలు చేయించగా, మూగ, వినికిడి లోపం ఉన్నట్లుగా వైద్యులు నిర్ధారించారు. శిశువుగా ఉన్నప్పుడే ఆపరేషన్ చేసి వినికిడి లోపం సరిచేస్తే మాటలు వచ్చే అవకాశం ఉందనే వైద్య నిపుణుల సూచించగా, ఆర్థిక స్తోమత లేక తిరుపతిలోని ఓ సంస్థను సంప్రదించారు. చికిత్స అందించినా ప్రయోజనం లేకపోవడంతో, 2019లో హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ దవాఖానకు వెళ్లారు. కూలీనాలి చేసుకుంటూ పోగేసుకున్న మొత్తాన్ని వెచ్చించడంతోపాటు కేంద్ర ప్రభుత్వ అడిప్ స్కీం కింద చిన్నారికి ఎడమ చెవి పై భాగంలో తలకు సర్జరీ చేసి 'కాక్లర్ ఇంప్లాంట్' అమర్చారు. శబ్దాలు వింటూ స్పీచ్ థెరపీ ద్వారా మాటలకు స్పందించడంతో తల్లిదండ్రులు ఆనందించారు. అయితే కొద్ది నెలల తర్వాత చెవికి ఇన్‌ఫెక్షన్ సోకింది. సత్వరమే ఆపరేషన్ చేయాలని చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. తమ ఆర్థిక పరిస్థితి గురించి ఆస్పత్రి యాజమాన్యానికి విన్నవించడంతో ఉదారంగా చెవికి ఆపరేషన్ చేశారు. అయితే పాప ఆరోగ్యం మెరుగుపడుతున్న క్రమంలోనే కాక్లర్ ఇంప్లాంట్ మెషిన్ దెబ్బతిని వినికిడి శక్తి కోల్పోయింది. తిరిగి మళ్లీ వైద్యులను సంప్రదించగా, కొత్త కాక్లర్ ఇంప్లాంట్ హియరింగ్ మెషిన్ అమర్చాలని సూచించడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. నెలవారీ వాయిదా పద్ధతిలో రూ.8 లక్షల విలువైన మెషిన్‌ను కొనుగోలు చేసి అమర్చడంతో వినికిడి శక్తి తిరిగి వచ్చింది. అయితే అప్పటికే అప్పుల భారం పెరగడం, క్యాన్సర్‌తో రాజశేఖర్ తండ్రి మృతి చెందడంతో ఆర్థిక ఇబ్బందులు మరింత చుట్టుముట్టాయి. ప్రతి నెలా రూ.10వేలకు పైగా చెల్లించే పరిస్థితి లేక స్పీచ్ థెరపీని నిలిపేశారు. ఆపన్నహస్తం కోసం చేతులెత్తి ప్రార్థిస్తున్నారు. దయార్ద్ర హృదయులు 7702488503 నంబర్‌కు గూగుల్ పే లేదా ఫోన్‌పే ద్వారా ఆర్థిక సాయం చేయాలని చిన్నారి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.



అల్ఫోర్స్ విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి వేడుకల్లో విద్యార్థులతో విద్యాసంస్థల చైర్‌పర్సన్ డాక్టర్ వీ వనజారెడ్డి

## అల్ఫోర్స్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి

రామడుగు, జనవరి8: గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ విద్యాలయంలో బుధవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్‌పర్సన్ డాక్టర్ వీ వనజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. వనజారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అంటేనే వివిధ సంస్కృతి, సంప్రదాయాలకు కేంద్ర బిందువని చెప్పారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి


- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ

విద్యానగర్, జనవరి 8: జిల్లా వ్యాప్తంగా ఆశా కార్యకర్తల నుంచి వైద్యుల వరకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, ప్రభుత్వ దవాఖానాల్లోనే డెలివరీలు జరిగేలా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ సూచించారు. బుధవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీ, ఫార్మసిస్టులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ఇంటింటా సర్వే చేసి గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు చేయాలని, టీటీ వ్యాక్సిన్‌ను వేయించాలన్నారు. అవసరమైన ఐరన్ మాత్రలు ఇవ్వాలని, పౌష్టికాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుజాత మాట్లాడుతూ ఎన్‌సీడీ కేసులను సమీక్షించి వందశాతం పూర్తయ్యేలా చేయాలన్నారు. 30 ఏండ్ల పైబడిన వారందరూ బీపీ, షుగర్, క్యాన్సర్ లాంటి పరీక్షలను చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సాజిదా అతహరి, చందు, ఉమశ్రీ, సన, జవేరియా, స్వామి, హెల్త్ ఎడ్యుకేటర్ కైక పాల్గొన్నారు.


SUPER HIT.. 2వ వారం



సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.00,6.30PM
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.00,6.00
తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.25,8.20PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 4.55PM
PVR గలేరియా - పంజాగుట్ట 4.40PM
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 4.45PM
Cinépolis టిఎన్‌ఆర్ - కొంపల్లి 4.55M
AMR ఎఎంఆర్ - మౌలాలి 12.00,2.30PM
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 7.30PM
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 12.30PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 4.00PM
AMB గచ్చిబౌలి 10.15,1.15,7.40,10.30
ఎఎఎ - అమీర్‌పేట్ 1.05,4.35,10.15
లక్ష్మీకళ - మూసాపేట్ 9.30PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 7.20PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.20,4.25,7.30PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.30,7.25,10.30PM
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.30,7.25PM
సినీప్లానెట్ - కొంపల్లి 10.25PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 9.00PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.30PM
జెపి ఎ/సి - చందానగర్ 10.20,7.30PM
GLOBAL CINEMAS




MYTHRI THEATRES విమల్ ఎ/సి - బాలానగర్
MYTHRI THEATRES మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్
MYTHRI THEATRES జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్
దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
SVC శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
శాంతి 70 - నారాయణగూడ
భ్రమరాంబ/మల్లికార్జున కాంప్లెక్స్ ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ ఎ/సి - కూకట్‌పల్లి
తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్
SVC శివశక్తి ఎ/సి - కాప్రా
గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ
సాయిరామ్ - మల్కాజ్‌గిరి
అలంకార్ - లంగర్‌హౌస్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
సంపూర్ణ - వనస్థలిపురం
రంగ ఎ/సి - జీడిమెట్ల
నర్తకి ఎ/సి - అల్వాల్
SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం
సాయిరంగ - మియాపూర్
విజేత ఎ/సి - బోరబండ
రామకృష్ణ 35 ఎ/సి - అబిడ్స్
BR హైటెక్ - మాదాపూర్
VLS శ్రీదేవి - చిలకలగూడ
శ్రీరమణ 35 - అంబర్‌పేట్
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం
ముకుంద్ ఎ/సి - మేడ్చల్
తారకరామ ఎ/సి - కాచిగూడ
ఆరాధన ఎ/సి - తార్నాక
సెన్సేషన్ - ఖైరతాబాద్
స్వప్న 35 - కాటేదాన్
సాయిపూజ - సూరారం
గణేష్ ఎ/సి - శంషాబాద్
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి
PVR PRISM మాల్ - గచ్చిబౌలి
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మిరజ్ సినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మినరసింహ - మియాపూర్
Cinépolis లూలూ మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ
Cinépolis టిఎన్‌ఆర్ ఎ/సి - కొంపల్లి
AMR ఎఎంఆర్ - మౌలాలి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్
MOVIETIME యస్‌ఎల్‌టి - గచ్చిబౌలి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి
ఎఎఎ - అమీర్‌పేట్
AMB ఎఎంబి - గచ్చిబౌలి
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN శివగంగ ఎ/సి - గడ్డిన్నారం
ASIAN షా కాంప్లెక్స్ ఎ/సి - చింతల్
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
సినీప్లానెట్ - కొంపల్లి
విజయలక్ష్మి - ఎల్‌బినగర్
సినీమార్ట్ - ఆర్.సి.పురం
TIVOLI టివోలి - సికింద్రాబాద్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
జెపి ఎ/సి - చందానగర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP